క్లుప్తంగా

23న వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ఎన్నికలు

వనస్థలిపురం: వనస్థలిపురం నివాసుల ఫేజ్–1, 2 సంక్షేమ సంఘం ఎన్నికలను ఈ నెల 23న నిర్వహిస్తామని ఎన్నికల అధికారి కె.మహదేవ్, సహాయ ఎన్నికల అధికారి ఎస్.జ్ఞానేశ్వర్ ఒక ప్ర కటనలో తెలిపారు. ఈ నెల 6న ఓటర్ల జాబి తా విడుదల, 9 నుంచి 12వ తేదీ వరకు నామి నేషన్ల స్వీకరణ, 13న నామినేషన్ల ఉపసంహ రణకు గడువు, 14న పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన చేస్తామన్నారు. అసోసి యేషన్ హాల్‌లో ఈనెల 23వ తేదీ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటింగ్, అనంతరం మధ్యాహ్నం 3.30 నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామన్నారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 75, వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 85, కాకర 55, బీర 40, క్యాబేజీ 18, ఫ్రెంచి బీన్స్ 75–105, క్యారెట్ 45, దొండ 35–40, చిక్కుడు 75, గోకర 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 65, ఆలు 23, దోస 23, సొర 15, పొట్ల 18, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 35. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

కాలనీల్లోని సమస్యలు పరిష్కరిస్తా



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్: కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా సోమవారం ఆయన డివిజన్‌లోని బీడీఎల్, అరుణోదయ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆయా కాలనీలలో వరద నీరు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను గుర్తించామని, అధికారులతో చర్చించి వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

విద్యాసంస్థల్లో ఉల్లంఘనలపై చర్యలు తీసుకోండి



ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసులు

హస్తినాపురం: ఉన్నత విద్యాసంస్థల్లో ఉల్లంఘనలకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ విద్యానియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రిని కలిసిన ఆయన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించని, అధ్యాపకులకు వేతన సిఫార్సుల ప్రకారం జీతాలు చెల్లించని ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, టెక్నికల్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆనపోసల వెంకటేశ్వర్లు, యోగేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

అభినందనలు



మన్సూరాబాద్: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్‌ఐ) సదరన్ రీజియన్ నూతన ఏడీజీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రప్రసాద్‌నగర్‌ను జీఎస్‌ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సోమవారం పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆదర్ల మహేష్, కార్యదర్శి మధిర సత్యనారాయణ, ప్రతినిధులు శ్రీనివాసరావు, చక్రేశ్వర్, ఆనంద్‌కుమార్, మేఘరాజ్, శివశంకర్, కిషోర్‌కుమార్, అమర్నాథ్, యాదయ్య, కిషన్, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయండి

నాగోలు: కొత్తపేట డివిజన్ న్యూమారుతి నగర్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ జలమండలి అధికారులను కోరారు. న్యూ మారుతి నగర్‌లోని రోడ్ నంబర్ 10 లో డ్రైనేజీ లైన్ పనులు పూర్తి అయినా.. రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన సోమవారం న్యూమారుతి నగర్‌లో పర్యటించి రోడ్డును పరిశీలించారు. వెంటనే సంబంధిత వాటర్ వర్క్స్ డీజీఎంతో మాట్లాడి రోడ్డు మరమ్మతులు చేయించాలని సూచించారు. కాలనీవాసులు నాయకులు మంచి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి



దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ బృందం: గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని షిరిడీ సాయిబాబా ఆలయాలతో పాటు ఇతర ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలతో అందంగా అలంకరించారు. దక్షిణ షిరిడీగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో సోమవారం తెల్లవారు జాము నుంచే భక్తులు బాబా దర్శనం కోసం బారులు తీరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రాంమోహన్‌గౌడ్ పూజలు నిర్వహిచారు.

- బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బాలాజీనగర్, విజయపురి కాలనీ ఫేస్–1, వైదేహీనగర్, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీల్లోని బాబా ఆలయాల్లో పూజలు నిర్వహించారు.
- ఎల్‌బీనగర్ ప్రసన్నాంజనేయ ఆలయ ఆవరణలోని బాబా మందిరంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు, శ్రీరాంనగర్‌లోని బాబా ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద నిర్వాహకులకు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.
- నాగోలు జైపురికాలనీలోని బాబా మందిరంలో నిర్వహించిన పూజల్లో ఎల్‌బీనగర్ డీసీపీ సాయి శ్రీ, దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి, అనంతుల రాజారెడ్డి పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకుడు గుణగంటి రాములుగౌడ్, అంజమ్మ, లలిత, లక్ష్మి, పుష్పలత, వెంకట్‌రెడ్డి, రావుల రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్నదానం, చీరల పంపిణీ

వనస్థలిపురం: గురుపౌర్ణమిని సందర్భంగా భం భం సద్గురు అన్వరానంద స్వామి భక్తబృందం ఆధ్వర్యంలో సోమవారం వనస్థలిపురం గణేష్ ఆలయ సమీపంలో గురుపూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సంజయ్‌కుమార్, మహేశ్వర్‌రెడ్డి, సంజీవరావు, సుబ్బారెడ్డి, శివకుమార్, లక్ష్మణ్‌గౌడ్ కె.సంజీవరెడ్డి, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గురుపూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న భం భం సద్గురు అన్వరానంద స్వామి భక్తబృందం సభ్యులు



దిల్‌సుఖ్‌నగర్ బాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు



పూజల్లో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



సాయినగర్‌లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



పూజల్లో బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



పూజల్లో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి



సాయిబాబా గుడిలో పూజల్లో పాల్గొన్న లింగాల హరిగౌడ్



సలీంనగర్ సాయిబాబా సంస్థాన్‌లో రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి



దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆలయంలో బాబా దర్శనానికి బారులు తీరిన భక్తులు



జైపురి కాలనీలో డీసీపీ సాయిశ్రీకి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వెంటనే 'డబుల్' ఇళ్లు కేటాయించాలి: సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రాచారి

నాగోలు: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే ఇల్లు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆందోజు రవీంద్రాచారి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం న్యూనాగోలు కాలనీలోని ఎస్‌కే డాంగే భవన్‌లో బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన సీపీఐ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవీంద్రాచారి మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 2016లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి వర్గాల వారికి ఇప్పటి వరకూ ఇళ్లు కేటాయించలేదన్నారు. అద్దె ఇళ్లలో ఉంటున్న పేదలు ప్రతి నెలా వేలల్లో అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దరఖాస్తుదారులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ మేడ్చల్ జిల్లా నాయకులు పి.రామనారాయణ, పార్టీ నాయకులు భూపతి సురేష్, చింతల లలిత, ఎస్ రాములు, పి.మధు, సంజన, యు.మల్లేష్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో వాతావరణ కాలుష్యానికి చెక్



మొక్కలతో శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల చిన్నారులు

చంపాపేట: మొక్కల పెంపకంతో వాతావరణ కాలుష్యానికి ఇట్టే చెక్ పెట్టవచ్చని విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయుడు లెక్కల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, వాటి ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఆయన కాలనీ వీధుల్లో మొక్కలు నాటారు. అనంతరం మొక్కలను నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లలితారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ, అనిత, బీనా, గీతాంజలి పాల్గొన్నారు.

ఎస్‌కేడీ నగర్‌లో...

బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్‌కేడీ నగర్ కాలనీలోని దిల్‌సుఖ్ నగర్ పబ్లిక్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఖాళీ స్థలంలో ఆయన మొక్కలు నాటారు. పాఠశాల ప్రిన్సిపల్ రంజని, ఉపాధ్యాయులు వేణు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

నాగోలు: ఇద్దరు పిల్లలతో పాటు తల్లి అదృశ్యమైన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... హస్తినాపురం, సంతోషిమాత కాలనీలో నివాసం ఉండే కాట్రావత్ సురేష్ ఆటో డ్రైవర్. ఇతను శిరీష అనే మహిళను ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నా డు. వీరికి నాలుగేళ్ల కుమార్తె రాధిక, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. శిరీష 2 నెలలుగా ఎల్‌బీనగర్‌లో టీ స్టాల్ నడుపుతోంది. సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్లిన సురేష్ సాయంత్రం సమయంలో తన పక్కింటి వారికి ఫోన్ చేసి తన భార్యకు ఫోన్ ఇవ్వమని కోరాడు. వారు ఇంట్లో ఎవ్వరూ లేరని చెప్పడంతో వె ంటనే సురేష్ ఇంటికి వచ్చి చూడగా, భార్య, పిల్లలు బట్టలు కనిపించలే దు. బంధువులను వాకబు చేయడంతో పాటు ఇత ర ప్రాంతాల్లో వెతికినా భార్యాపిల్లల ఆచూకీ లభించలేదు. దీంతో అతను ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శిరీష నడుపుతున్న టీస్టాల్ వద్దకు ఓ వ్యక్తి తరచూ వచ్చి మాట్లాడేవాడని, అతడిపై తనకు అనుమానం ఉందని సురేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జైళ్ల శాఖ స్థలం కబ్జాదారుడికి నోటీసులు

సైదాబాద్: తెలంగాణ జైళ్ల శాఖకు చెందిన స్థలం కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వ్యక్తికి జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు నోటీసులు జారీ చేశారు. సైదాబాద్‌లోని మలకపేట ఏసీపీ కార్యాలయం చౌరస్తా వద్ద ఉన్న జైళ్లశాఖ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టాడు. ఈ విషయమై జైళ్లశాఖ అధికారులు సైదాబాద్ పోలీసులకు, జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. ఇందుకు స్పందించిన టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఫయీం సోమవారం కబ్జాదారుడికి నోటీసులు అందజేశారు. స్థలానికి చెందిన పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు చూపాలని కోరుతూ నోటీసులు జారీ చేశారు.

డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌కు సత్కారం



వనస్థలిపురం: వేదభూమి సంస్థ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ సందర్భంగా ఆదివారం రాత్రి వనస్థలిపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆచార్యుడు, కవి, పండితుడు, చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. శ్రీరంగాచార్య, కె.లక్ష్మయ్య, ఎంఎస్‌కే ప్రభు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మణ్‌కు నేతల శుభాకాంక్షలు

సైదాబాద్: తెలంగాణలో బీజేపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ సూచించారు. సోమవారం ఆయన జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు ప్రియదర్శిని, సునీల్, నవీన్, శ్రీకాంత్, రాజీవ్ ఆచార్య, చంద్రకుమార్ పాల్గొన్నారు.



పబ్లిక్ టాయిలెట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



పబ్లిక్ టాయిలెట్‌లోని సమస్యలను పరిశీలిస్తున్న యాదగిరి

ఎల్‌బీనగర్: నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల ప్రధాన రహదారుల పక్కన హంగూ ఆర్భాటాలతో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ మౌలిక సదుపాయాలు లేక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని ఎల్‌బీనగర్ బీఎస్పీ ఇన్‌చార్జి జక్క యాదగిరి అన్నారు. సోమవారం ఆయన రహదారుల పక్కన ఏర్పాటు చేసిన పలు పబ్లిక్ టాయిలెట్స్‌లో నీటి సరఫరా, విద్యుత్ లేమి, పరిసరాలలో పడకేసిన పారిశుద్ధ్యం, ముక్కుపుటలు అదిరే దుర్గంధ వంటి సమస్యలను పరిశీలించారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ సర్కిల్ అధికారులు స్పందించి ప్రతీ పబ్లిక్ టాయిలెట్‌ల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని, వాటి నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుమార్, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐఎస్‌సదన్‌లో బీజేపీ బహిరంగ సభ



సభ వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

సైదాబాద్: ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐఎస్‌సదన్ చౌరస్తాలో బహిరంగసభ నిర్వహిస్తున్నామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధి వీరేంద్రబాబు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఐఎస్‌సదన్‌లో నిర్వహించిన బహిరంగసభ సన్నాహక సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఐఎస్‌సదన్‌లోని మందిర్ మసీద్ చౌరస్తా వద్ద నిర్వహించే బహిరంగసభకు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు. నాయకులు సహదేవ్‌యాదవ్, ధీరజ్, శేఖర్, నిరంజన్, మహేష్, వెంకట్‌రెడ్డి, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలలను కట్టడి చేయండి



డీఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న మోతీలాల్ నాయక్ తదితరులు

సైదాబాద్: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేయాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం హైదరాబాద్ డీఈఓ కార్యాలయంలో అధికారి శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం సింగరేణి కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాలకు విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా.. దాని నిర్వాహకులు విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి రూ.లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరారు. సంఘం నాయకులు సక్రిబాయ్, దేవుల నాయక్, జుక్కిబాయ్, శాంతి, సరిత, దేవానాయక్ పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకెళ్తా



శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

చైతన్యపురి: డివిజన్ పరిధిలోని న్యూమారుతీనగర్ కాలనీలోని సమస్యలను ఎంపీ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలోని ఆంజనేయ ఆలయ ఆవరణలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఆయన పరిశీలించారు. పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఈ వాటర్ ట్యాంక్‌ను తొలగించి ఆ స్థలాన్ని కాలనీవాసులకు అప్పగించేలా చూడాలని స్థానికులు ఆయనను కోరారు. వాటర్ ట్యాంక్ ఉన్న స్థలం తమ కాలనీకి సంబంధించింది కాగా, ఇక్కడ మెట్రో వాటర్ బిల్ కౌంటర్‌కు కొంత స్థలం ఇచ్చామని, అయితే, మొత్తం స్థలాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంపీతో మాట్లాడి వాటర్ ట్యాంక్ స్థలం సమస్యతో పాటు కాలనీలోని ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు రాంరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్, సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బండ సురేందర్‌రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, కుట్ల నర్సింహ యాదవ్, పన్యాల జైపాల్‌రెడ్డి మహేష్, సాయి, సూర్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పండుగలు ఐక్యతను చాటుతాయి: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే బలాలను సత్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మలక్‌పేట: పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను చాటుతాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మలక్‌పేట మైత్రీ కమిటీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం పంజేషాహలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. బోనాల పండుగకు ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించాలని, రోడ్లు, లైటింగ్ ఏర్పాట చేయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఆయన్ను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లింగాల బస్వరాజ్‌గౌడ్, గొట్టిపర్తి సురేష్‌గౌడ్, లింగాల శ్రీనప్పగౌడ్, సుమన్‌గౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం: సామ



సాయితిరుమల కాలనీలో కరపత్రాలు పంచుతున్న సామ రంగారెడ్డి

హస్తినాపురం: రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు, బస్తీల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయన సోమవారం హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీ, ద్వారకా తిరుమలకాలనీ, కస్తూరికాలనీ, భాగ్యనగర్ కాలనీ, సాయితిరుమలకాలనీ, శ్రీనగర్‌కాలనీల్లో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పి.నరేశ్‌యాదవ్‌తో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని రంగారెడ్డి విమర్శించారు. మల్లేష్‌గౌడ్, అమరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, సాయి, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్' నూతన కమిటీ పదవీ ప్రమాణం



మన్సూరాబాద్: లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ క్లబ్ 13వ ఇన్‌స్టాలేషన్ (పదవీ ప్రమాణ స్వీకారం) కార్యక్రమం ఎల్‌బీనగర్‌లోని హిమగిరి గార్డెన్స్‌లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్టీపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ మోహన్‌రావు తీగల, ఇన్‌స్టాలేషన్ అధికారిగా లయన్ ప్రభాకర్‌రెడ్డి యారాల, లయన్ డాక్టర్ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లయన్ శ్రీశైలం పున్న, కార్యదర్శి లయన్ రవీంద్రబాబు, కోశాధికారి లయన్ రాజేశ్వర్‌రెడ్డిలచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థి గృహానికి రూ.25 వేల విరాళం

దిల్‌సుఖ్‌నగర్: అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ముద్దం గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను అతని అత్తమామలు సోమవారం ఆర్‌కేపురంలో అనాథ విద్యార్థి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి తన మామ మహేందర్‌రెడ్డి ద్వారా విద్యార్థి గృహం విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరంలో అవసరమయ్యే టెక్స్‌బుక్స్, స్టేషనరీ కొనుగోలుకు రూ.25 వేలు విరాళంగా అందజేశారు. గత కొన్నేళ్లుగా ప్రతి విద్యా సంవత్సరానికి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డబ్బులు సమకూర్చుతున్నందుకు వారికి గృహం అధ్యక్షుడు మార్గం రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

